క్లుప్తంగా

మంత్రి తుమ్మలను కలిసిన పద్మశాలీలు



మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో పద్మశాలి సంఘం నాయకులు

తిరుమలగిరి (తుంగతుర్తి): చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని పద్మశాలి సంఘం నాయకులు కోరారు. ఈ మేరకు సోమవారం ఖమ్మంలో చేనేత, జౌళిశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసి విన్నవించారు. చేనేత కార్మికుల సంక్షేమం కోసం నేతన్న పొదుపు, అభయహస్తం, నేతన్న భరోసా, నేతన్న భద్రత వంటి పథకాల అమలుకు జీవో జారీ చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి వంగరి బ్రహ్మం, సోమకృష్ణ, మధు, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

10ఎల్ కాలువకు మరమ్మతులు పూర్తి



కాలువలో మట్టి తీస్తుండగా పారుతున్న నీళ్లు

అర్వపల్లి: జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లి నుంచి కొమ్మాల, తూర్పుతండా మీదుగా కోడూరు తదితర గ్రామాలకు వెళ్లే 10ఎల్ కాలువ తాత్కాలిక మరమ్మతు పనులను సోమవారం పూర్తి చేశారు. ఈ కాలువ పూర్తిగా కంపచెట్లు, మట్టితో నిండిపోవడంతో నీళ్లు సరిగా పారడం లేదు. దీంతో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు ఆధ్వర్యంలో జాజిరెడ్డిగూడెం పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి మరమ్మతు పనులు చేయించారు. సుమారు 7 కిలోమీటర్ల మేర కాలువను మరమ్మతు చేయించినట్లు సురేందర్‌రెడ్డి తెలిపారు. మరమ్మతుతో కాలువలో నీళ్లు సాఫీగా పారుతున్నట్లు చెప్పారు.

కోడూరులో వైద్యశిబిరం



శిబిరానికి వచ్చిన రోగులతో వైద్యసిబ్బంది

అర్వపల్లి: మండలంలోని కోడూరు గ్రామంలో సోమవారం 100 రోజుల నిక్షయ శివిర్ ప్రత్యేక వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ బి.నగేష్ మాట్లాడుతూ టీబీ వ్యాధి లక్షణాలు, నివారణ చర్యలు, చికిత్సా విధానం గురించి తెలియజేశారు. ఈ వ్యాధి సోకినవారికి ఆరు నెలల పాటు ఉచితంగా మందులు అందజేసి నయం చేయనున్నట్లు చెప్పారు. అలాగే కొంతమంది నుంచి వ్యాధి నిర్ధారణ కోసం తెమడ పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ లలిత, టీబీ నోడల్ పర్సన్ కుంభం వీరయ్య, ల్యాబ్ టెక్నీషియన్ చొక్కయ్య, ఆశ కార్యకర్తలు నాగమ్మ, కర్మిల పాల్గొన్నారు.

కరపత్రాలు ఆవిష్కరణ



కరపత్రం ఆవిష్కరిస్తున్న నాయకులు

ఆత్మకూరు (ఎస్): సూర్యాపేటలోని తిరుమల గ్రాండ్‌లో ఈనెల 5న నిర్వహించే అరుణోదయ సాంస్కృతిక సమైక్య విలీన సభకు తరలిరావాలని ఆ సమైక్య జిల్లా సహాయ కార్యదర్శి ఎర్ర ఉమేష్ కోరారు. సోమవారం ఆత్మకూర్ (ఎస్) మండలం బొప్పారంలో అరుణోదయ విలీన సభ కరపత్రాలను గ్రామస్తులతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. ఈ సభకు ప్రొఫెసర్ కాశీం హాజరుకానున్నారని తెలిపారు. కార్యక్రమంలో న్యూడెమోక్రసీ గ్రామ కార్యదర్శి గుండెబోయిన వెంకన్న, పగడాల సుధాకర్ రెడ్డి, చంటి, బొజ్జ నవీన్, గడ్డం ఉపేందర్, ఎర్ర ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

సోమిరెడ్డి సేవలు మరువలేనివి



వర్ధంతి సభలో మాట్లాడుతున్న యాదగిరి

తిరుమలగిరి (తుంగతుర్తి): సీపీఐ సీనియర్ నాయకుడు వాసిరెడ్డి సోమిరెడ్డి సేవలు మరువలేనివని ఆ పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి ఎల్లంల యాదగిరి అన్నారు. సోమవారం తొండ గ్రామంలో వాసిరెడ్డి సోమిరెడ్డి 2వ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి చిత్రపటానికి నివాళులర్పించి మాట్లాడారు. ఈ సభలో శ్రీకాంత్, ఫయాజ్, మల్లయ్య, ఎక్బాల్, గట్టమ్మ, మల్లయ్య, స్వరూప, యాకన్న, కొమురయ్య పాల్గొన్నారు.

మార్కెట్ యార్డు కలేనా?

- తుంగతుర్తిలో కార్యాలయం, గోదాము నిర్మాణాలకే పరిమితం
- రేకుల షెడ్లు, సీసీ ప్లాట్‌ఫామ్‌లకు పడని పునాదిరాయి
- ఏడేళ్ల నుంచి రైతులకు తప్పని ఎదురుచూపులు



తుంగతుర్తిలో నిర్మించిన గోదాము



వ్యవసాయ మార్కెట్ కార్యాలయం

తుంగతుర్తి: రైతుల సౌకర్యార్థం తుంగతుర్తిలో వ్యవసాయ మార్కెట్ యార్డు నిర్మించాలని ఏడేళ్ల క్రితం శంకుస్థాపన చేశారు. అయినా నేటికీ యార్డు నిర్మాణానికి పునాది రాయి పడలేదు. ఇదిలా ఉంటే యార్డుకు అనుబంధంగా గోదాము, మార్కెట్ కార్యాలయ నిర్మించారు తప్పితే అసలు మార్కెట్ యార్డుకు షెడ్లనే ఏర్పాటు చేయలేదు. దీంతో తుంగతుర్తి మండలం రైతులకు మార్కెట్ మంజూరైనా ఫలితం లేకుండా పోయింది. పైగా యార్డు నిర్మాణంలో భాగంగా నిర్మించిన గోదాము, కార్యాలయాన్ని ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఈవీఎంలు భద్రపర్చడానికి స్ట్రాంగ్ రూమ్‌గా వాడుకుంటోంది. దీంతో తమకు ఎలాంటి ఉపయోగం లేకుండా పోయిందని రైతులు వాపోతున్నారు.

గోదాము, కార్యాలయ నిర్మాణానికే రూ.3 కోట్ల వ్యయం

తుంగతుర్తి మండలంలో ప్రైవేట్ వ్యాపారులు పంటలను తక్కువ ధరకు కొనుగోలు చేస్తుండటంతో రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు. ఈ నేపథ్యంలో రైతుల డిమాండ్ మేరకు తుంగతుర్తి, మద్దిరాల, నూతనకల్ మండలాల రైతులకు ఉపయోగపడేలా 2016 సంవత్సరంలో తుంగతుర్తిలో మార్కెట్ యార్డుకు శంకుస్థాపన చేశారు. అనంతరం ప్రభుత్వం రూ.3కోట్ల నిధులు విడుదల చేయడంతో 2018లో మార్కెట్ యార్డును నిర్మించకుండా గోదాము నిర్మించారు. అలాగే 2022లో వ్యవసాయ మార్కెట్ కార్యాలయాన్ని నిర్మించారు. పైగా మార్కెట్‌కు సంబంధించి ఒక కార్యదర్శిని, ఆరుగురు కాంట్రాక్ట్ ఉద్యోగులను నియమించారు. కానీ, నేటికీ యార్డుకు సంబంధించిన షెడ్లు, సీసీ ప్లాట్‌ఫామ్, రైతులకు విశ్రాంతి గది నిర్మించలేదు. దీంతో తుంగతుర్తిలో మార్కెట్ యార్డు లేక ఈ మూడు మండలాల రైతులు తిరుమలగిరి, లేదా సూర్యాపేట మార్కెట్లకు తమ ధాన్యం తీసుకెళ్లి అమ్ముకుంటున్నారు. కొందరు అంతదూరం వెళ్లలేక స్థానిక ప్రైవేట్ వ్యాపారులకు అమ్ముకుంటూ తీవ్రంగా నష్టపోతున్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి తుంగతుర్తిలో మార్కెట్ యార్డును నిర్మించి వినియోగంలోకి తెచ్చి ఈ యాసంగి సీజన్ ధాన్యం కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.

ప్రభుత్వ ఆదేశాలతో తదుపరి చర్యలు

తుంగతుర్తిలో వ్యవసాయ మార్కెట్ యార్డుకు సంబంధించి ఇంకా షెడ్ల నిర్మాణం జరగలేదు. ప్రస్తుతం మార్కెట్ కార్యాలయం, గోదాము నిర్మాణం పూర్తయింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు యార్డు నిర్మాణానికి తదుపరి చర్యలు తీసుకుంటాం.

– మార్కెట్ సెక్రటరీ సురేష్, తుంగతుర్తి


మార్కెట్ యార్డు నిర్మించాలి



తుంగతుర్తిలో మార్కెట్ యార్డు నిర్మించి వెంటనే పంట ఉత్పత్తులను కొనుగోళ్లు చేయాలి. ఇక్కడ మార్కెట్ లేక వ్యాపారులు తక్కువ ధరకే ధాన్యం కొనుగోలు చేస్తుండడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ యాసంగి సీజన్ నుంచైనా మార్కెట్‌ను అందుబాటులోకి తేవాలి.

– బుర్ర శ్రీనివాస్, సీపీఎం మండల కార్యదర్శి, తుంగతుర్తి

సూర్యక్షేత్రంలో నేడు రథసప్తమి వేడుకలు



విద్యుత్ దీపాల వెలుగులో సూర్యక్షేత్రం

అర్వపల్లి: జాజిరెడ్డిగూడెం మండలం తిమ్మాపురం లోని అఖండ జ్యోతి స్వరూప సూర్యనారాయణస్వామి క్షేత్రంలో మంగళవారం రథసప్తమి వేడుకలు జరగనున్నాయి. తెల్లవారుజామున 4గంటలకు వేడుకలు మొదలుకానున్నాయి. తొలుత క్షేత్రంలో స్వామి వారికి సుప్రభాత సేవ, అభిషేకం, అలంకరణ కార్యక్రమాలు జరుగుతాయి. అనంతరం 5.30 గంటలకు స్వామి దర్శనం మొదలవుతుంది. భక్త బృందాలచే భజనలు ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు జరగనున్నాయి. సాయంత్రం 5గంటలకు ఉషా పద్మిని చాయా సమేత సూర్యనారాయణస్వామి కల్యాణ మహోత్సవం జరగనుంది. ఈ సందర్భంగా క్షేత్రాన్ని విద్యుత్ దీపాలు, కాగిత, పూల తోరణాలతో అలంకరించారు. భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు క్షేత్ర వ్యవస్థాపకుడు జనార్దన్‌స్వామి తెలిపారు.

నేడు రాజకీయ పార్టీల నేతలతో సమావేశం

అర్వపల్లి: గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితా సవరణ తదితర అంశాలపై చర్చించుటకు మంగళవారం అర్వపల్లిలోని జాజిరెడ్డిగూడెం మండల పరిషత్ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జి ఎంపీడీఓ సత్యనారాయణరెడ్డి తెలిపారు. ఈ సమావేశానికి ఆయా పార్టీల బాధ్యులు హాజరు కావాలని కోరారు.

నాగారంలో..

నాగారం: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం ఓటరు జాబితాపై వివిధ రాజకీయ పార్టీల నాయకులతో మండల స్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ కె.మారయ్య తెలిపారు. సమావేశానికి వివిధ పార్టీ మండల అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శులు హాజరు కావాలని కోరారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక



విద్యార్థిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

చివ్వెంల: సీబీఎస్ఈ ఆధ్వర్యంలో విజయవాడలో గతేడాది డిసెంబర్ 7న నిర్వహించిన స్కిల్ ఎక్స్‌పో రీజినల్ స్థాయి పోటీల్లో చివ్వెంల మండలం దురాజ్‌పల్లి గ్రామ శివారులోని ఎంఎస్ఆర్ సెంట్రల్ స్కూల్ తొమ్మిదవ తరగతి విద్యార్థులు కొల్లు మహిధర్,బి.శ్రీకర్ ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయికి ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ బి.ప్రభాకర్ తెలిపారు. డ్రైవర్ తప్పు చేసిన, బస్సులో సాంకేతిక సమస్య ఉన్నా, డ్రైవర్ ఆకస్మాత్తుగా గుండెపోటుకు గురైన వెంటనే తెలియజేసే విధానాన్ని తమ విద్యార్థులు ఎక్స్‌పోలో ప్రదర్శించారని పేర్కొన్నారు. ఈనెల 6న రాజస్తాన్‌లోని జోద్‌పూర్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో నిర్వహించే జాతీయ స్థాయి పోటీల్లో విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం పాఠశాలలో విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

ప్రజా సమస్యలపై పోరు హర్షణీయం



క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న యోగానందచారి

అర్వపల్లి: ప్రజా సమస్యలపై పూలే, అంబేద్కర్ ఆశయ పోరాట సమితి పోరాడడం హర్షణీయమని డీసీసీ ఉపాధ్యక్షుడు దరూరి యోగానందచారి అన్నారు. పూలే, అంబేద్కర్ ఆశయ పోరాట సమితి ఆధ్వర్యంలో సోమవారం అర్వపల్లిలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఈదురు వీరపాపయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపాక సత్యం, శిగ నసీర్‌గౌడ్, జెర్రిపోతుల సోమయ్య, దొనకొండ వెంకన్న, జనార్దన్, సైదులు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు రూ.6వేల పెన్షన్ ఇవ్వాలి



తుంగతుర్తిలో ఎంపీడీఓకు వినతి పత్రం అందజేస్తున్న దివ్యాంగులు

తుంగతుర్తి: దివ్యాంగులకు నెలకు రూ.6వేలు పెన్షన్ ఇవ్వాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం తుంగతుర్తి మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట దివ్యాంగులు చేపట్టిన ధర్నాకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. నూతనంగా సదరం సర్టిఫికెట్ ఉన్నావారికి పెన్షన్‌కు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించాలని, సదరం క్యాంపులు మండల కేంద్రాల్లో నిర్వహించాలన్నారు. అలాగే దివ్యాంగ్యులకు బ్యాంకు లింకేజి లేకుండా సబ్సిడీపై రూ.10లక్షల వరకు రుణాలు మంజూరు చేయాలని, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వాలని, ఆర్టీసీ బస్సుల్లో పూర్తిగా ఉచిత ప్రయాణం కల్పించాలని కోరారు. అనంతరం ఎంపీడీఓ శేషుకుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ధర్నాలో బీఆర్ఎస్ నాయకులు గుండగాని రాములుగౌడ్, అంగోతు నరేష్, గోపగాని శ్రీనివాస్, దివ్యాంగుల సంఘం నాయకులు గుండాల కొమరయ్య, శ్రీరాములు, నాగమల్లు, వెంకటేష్, సాయి కిరణ్, గోపగాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

'సొంత ఖర్చుతో షెడ్డు నిర్మిస్తాం'

అర్వపల్లి: జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలోని మూసీనది ఒడ్డున ఉన్న గంగదేవమ్మ ఆలయ సన్నిధిలో భక్తుల కోసం తమ సొంత ఖర్చుతో రేకుల షెడ్డు నిర్మిస్తామని గ్రామానికి చెందిన బ్లాక్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, మండల నాయకుడు బింగి కృష్ణమూర్తి తెలిపారు. సోమవారం అర్వపల్లిలో వారు ముదిరాజ్ సంఘం నాయకులతో సమావేశమై మాట్లాడారు. ఈ మేరకు సంఘం నాయకులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మామిడి సత్యనారాయణ, చైర్మన్ మామిడి విజయ్‌కుమార్, గీస సత్తయ్య, ప్రవీణ్, బండారి నారాయణ, చింతల సురేష్, భద్రయ్య ఉన్నారు.

అమరవీరుల స్ఫూర్తితో పోరాడుతాం



భక్తాళాపురంలో నెమ్మాది వెంకటేశ్వర్లును సన్మానిస్తున్న గ్రామస్తులు

పెన్‌పహాడ్: ఎర్రజెండా పట్టి అమరవీరుల స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాడుతామని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఎన్నికైన నెమ్మాది వెంకటేశ్వర్లు సోమవారం తన స్వగ్రామమైన పెన్‌పహాడ్ మండలం భక్తాళాపురం వచ్చిన సందర్భంగా చైతన్య వేదిక, పౌర స్పందన వేదిక సంయుక్తంగా సన్మానించాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని పేదలందరికీ ఇళ్లు, ఇళ్ల స్థలాలు, కార్మికులకు కనీస వేతనాల కోసం, స్కీం వర్కర్ల సమస్యలపై ప్రజా ఉద్యమాలు నిర్మిస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చింతం వెంకటేశ్వర్లు, నల్లపు రామ్మూర్తి, యాట ఉపేందర్, జుట్టుకొండ గణేష్, నెమ్మాది అడివయ్య, మచ్చ లింగయ్య, బుస్సా వీరయ్య, పోకల గురవయ్య, ఇరుగు రమేష్, గోపాల్‌దాసు శ్రీరాములు, పీరయ్య, రమేష్, వీరయ్య, వెంకన్న, బచ్చు రవి, నాగవెల్లి రాజేందర్, నవీన్, కిరణ్, గంధం గణేష్, శివకుమార్, నాగార్జున, రాములమ్మ, సౌభాగ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

కార్మిక, కర్షక వర్గాలను నిరాశపర్చిన బడ్జెట్



మాట్లాడుతున్న దంతాల రాంబాబు

భానుపురి (సూర్యాపేట): కార్మిక, కర్షక, పేద ప్రజల సంక్షేమానికి కేటాయింపుల్లో కేంద్ర బడ్జెట్ నిరాశపర్చిందని ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షుడు దంతాల రాంబాబు అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో సీపీఐ కార్యాలయంలో పెంట్ర కృష్ణ అధ్యక్షతన నిర్వమించిన రిక్షా కార్మికుల యూనియన్ అత్యవసర సమావేశంలో ఆయన మాట్లాడారు. పేద ప్రజలను వంచన చేసి బడా కార్పొరేట్ శక్తుల ఊడిగం చేసేలా బడ్జెట్ ఉందన్నారు. వ్యవసాయరంగ అభివృద్ధికి తగిన కేటాయింపులు జరపలేదన్నారు. ఈ సమావేశంలో సీపీఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ ప్రాంతీయ గౌరవ అధ్యక్షుడు చామల అశోక్ కుమార్, రిక్షా యూనియన్ కార్యదర్శి వాడపల్లి వెంకన్న, రిక్షా కార్మికులు బండ్ల హనుమంతు, వాడపల్లి శ్రీను, బానోత్ రంగా, రాము, గ్రాబియల్, లక్ష్మయ్య, కోటయ్య, గూడేలి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న డీఎస్పీ రవి

సూర్యాపేట టౌన్: జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్‌హెచ్ఆర్సీ) తెలంగాణ రాష్ట్ర కమిటీ నూతన సంవత్సర క్యాలెండర్‌ను సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో సూర్యాపేట డీఎస్పీ రవి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ చట్టాలను అనుసరించి ప్రజా సమస్యల పరిష్కారానికి కమిటీ కృషిచేయడం ప్రశంసనీయన్నారు. కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు పిడమర్తి నాగేశ్వరి, జిల్లా ఉపాధ్యక్షులు పర్వతం కోటాచారి, మేందికార్ సందీప్, శ్యాంప్రసాద్, బాణాల ముఖేష్, నాగరాజు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

చైతన్య సదస్సును జయప్రదం చేయాలి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

భానుపురి (సూర్యాపేట): గంజాయి, డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ఈనెల 6న సూర్యాపేటలోని పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో నిర్వహించే విద్యార్థి యువజన చైతన్య సదస్సును జయప్రదం చేయాలని తెలంగాణ విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షుడు బొమ్మగాని వినయ్‌గౌడ్ కోరారు. ఈ మేరకు సోమవారం సూర్యాపేట పట్టణంలోని 60 ఫీట్ల రోడ్డులో సదస్సు కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. మత్తు పదార్థాలు మనిషిని అన్నిరకాలుగా నిర్వీర్యం చేస్తుందన్నారు. సూర్యాపేటలో గంజాయి ప్రవేశానికి అవకాశం లేకుండా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి జనసమితి నాయకులు ముత్యం, మహేష్, సోహెల్, అమీర్‌ఖాన్, గణేష్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగాన్ని విస్మరించిన కేంద్రం



సమావేశంలో మాట్లాడుతున్న సింహాద్రి

భానుపురి (సూర్యాపేట): కేంద్ర ప్రభుత్వం విద్యారంగాన్ని విస్మరించి బడ్జెట్‌ను రూపొందించిందని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) జిల్లా అధ్యక్షుడు పుల్లూరి సింహాద్రి అన్నారు. సోమవారం సూర్యాపేటలోని చంద్రపుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బడ్జెట్‌లో విద్యారంగానికి 2.53 శాతం మాత్రమే నిధులు కేటాయించి కేంద్రం చేతులు దులుపుకుంటుందన్నారు. ప్రతి జిల్లాలో కొత్తగా ఐఐటీ, ఐఐఎం, నవోదయ, సైనిక్ స్కూల్స్ ఏర్పాటు చేస్తామని వాగ్దానం చేసిన బీజేపీ ప్రభుత్వం వాటిని మరిచిందన్నారు. ఈ సమావేశంలో మహేష్, పవన్, వినయ్, నవీన్, రవి,రాజు, శ్రీధర్, వేణు, సాయి, తరుణ్, గోపి పాల్గొన్నారు.

పాఠశాలల్లో వసంత పంచమి వేడుకలు



సూర్యాపేట టౌన్: శ్రీసరస్వతి విద్యాలయంలో మాట్లాడుతున్న ఒంటెద్దు శ్రీనివాస్‌రెడ్డి



సూర్యాపేట సరస్వతి విద్యాలయంలో చిన్నారులకు పలకలు పంపిణీ చేస్తున్న వెంపటి రవితేజ



అర్వపల్లి : మాంటిస్సోరి స్కూల్‌లో వసంత పంచమి వేడుకల్లో పాల్గొన్న టీచర్లు, చిన్నారులు



నూతనకల్ : అక్షరాభ్యాసంలో పాల్గొన్న సూపర్‌వైజర్ మంజులతారెడ్డి, సిబ్బంది

సూర్యాపేట టౌన్: పట్టణంలోని శ్రీసరస్వతీ విద్యాలయంలో సోమవారం వసంత పంచమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా 150 మంది చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ముందు సరస్వతి మాత చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం విద్యాలయం యాజమాన్య కమిటీ అధ్యక్షుడు ఒంటెద్దు శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన వక్త కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ సకల విద్యాప్రదాయిని శ్రీ సరస్వతీ మాత అని పేర్కొన్నారు. కార్యక్రమంలో యాజమాన్య కమిటీ కార్యదర్శి యానాల వెంకట్‌రెడ్డి, ఉపాధ్యక్షులు గుండా రమేష్, కోశాధికారి కొత్త మల్లికార్జున్ సలహా సభ్యులు పీవీ.లక్ష్మీనారాయణ, జి.హైమావతి, గజ్జల వెంకట్‌రెడ్డి, పర్వతం శ్రీధర్, శ్రీనివాస్, డాక్టర్ మురళీధర్‌రెడ్డి,నరేంద్రరావు, నాగావళి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

సరస్వతి విద్యాలయంలో..

సూర్యాపేటలోని సరస్వతి విద్యాలయంలో 200 మంది చిన్నారులకు వాసవీ యూత్ క్లబ్ అధ్యక్షుడు వెంపటి రవితేజ పలకలు, బలపాలు, బిస్కెట్లు అరటి పండ్లు పంపిణీ చేసి అక్షరాభ్యాసం నిర్వహించారు. కార్యక్రమంలో వాసవీ క్లబ్ డిస్ట్రిక్ట్ కేబినెట్ సెక్రటరీ బికుమళ్ల కృష్ణ, వెంపటి శబరీనాథ్, శ్యామ్‌సుందర్, యామ సంతోష్ పాల్గొన్నారు

అర్వపల్లి: అర్వపల్లిలోని మాంటిస్సోరి పాఠశాలలో చిన్నారులకు అక్షరభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ విపన్‌కుమార్, ఇన్‌చార్జి గిరిజ, హెచ్ఎం అమర్, ఉపాధ్యాయులు కె.చంద్రశేఖర్, రమ, దేవేంద్ర, రజిత, నిఖిత, నిర్మల, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నూతనకల్: అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మంజులతారెడ్డి అన్నారు. సోమవారం నూతనకల్ మండలం ఎర్రపహాడ్, చిల్పకుంట్ల అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహించిన సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆయా అంగన్‌వాడీల టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

'లక్ష డప్పులు-వేల గొంతులు'కు తరలిరావాలి



తుంగతుర్తిలో ర్యాలీ నిర్వహిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు



తిరుమలగిరిలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

తుంగతుర్తి: ఎస్సీ వర్గీకరణ కోసం ఈనెల7న హైదరాబాద్‌లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జరిగే లక్ష డప్పులు వేల గొంతులు కార్యక్రమానికి మాదిగలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరుతూ తుంగతుర్తిమండల కేంద్రంలో సోమవారం మాదిగ జర్నలిస్టుల సంఘం నాయకులు, ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాదిగ జర్నలిస్టు సంఘం నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా, జర్నలిస్టులు కొండగడుపుల లక్ష్మణ్, కొండగడుపుల ఎల్లయ్య, ఆకారపు ఎల్లయ్య, పోతురాజు వెంకన్న, ఇరుగు సైదులు, తడకమల్ల రవికుమార్, వంగాల వెంకన్న, ఎమ్మార్పీఎస్ నాయకులు కొండగడుపుల శ్రీనివాస్, మల్లెపాక రవీందర్, పోలేపాక వీరమల్లు, అంబేద్కర్, పరశురాం, అంజయ్య, సైదులు, మల్లేష్, అనిల్, నాగరాజు, నరేష్, ఆనందరావు, నవీన్, లక్ష్మీకాంత్, రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి (తుంగతుర్తి): హైదరాబాద్‌లో ఈనెల 7న జరిగే లక్ష డప్పులు- వేల గొంతుల సాంస్కృతిక ప్రదర్శన సభ పోస్టర్లను సోమవారం తిరుమలగిరిలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఆవిష్కరించారు. సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్‌చార్జి కందుకూరి సోమయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కందుకూరి శ్రీను, పోతరాజు సురేష్, రవి, శ్రీకాంత్, ఎల్లేష్, కమలాకర్, కొండయ్య, రంజిత్, బాబురావు, అంజయ్య, వెంకన్న పాల్గొన్నారు.

చివ్వెంల: మండలంలోని వట్టిఖమ్మంపహాడ్‌లో సోమవారం లక్ష డప్పులు-వేల గొంతులు సభ పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంఎస్పీ మండల అధ్యక్షుడు చెరుకుపల్లి కిరణ్ కుమార్, కొండ బుచ్చిబాబు, కలకొండ రాంబాబు, కొండ సురేష్, గోగుల ఈదయ్య, రమేష్, రాజు, నవిలె నాగరాజు, గ్యార వీరయ్య, గోగుల వెంకన్న, గోగుల గుర్వయ్య, గోగుల వెంకులు, కొండ లచ్చయ్య, బొమ్మగాని కొండయ్య, హరికృష్ణ పాల్గొన్నారు.

వన నర్సరీల పరిశీలన

మద్దిరాల: మండలంలోని జి.కొత్తపల్లి, చందుపట్ల, పోలుమల్ల గ్రామాల్లోని వన నర్సరీలను సోమవారం మద్దిరాల ఎంపీడీఓ సత్యనారాయణరెడ్డి పరిశీలించారు. చిన్ననెమిల ఆవాస గుట్టకాడి తండాను నూతన గ్రామ పంచాయతీగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినందున చిన్ననెమిల గ్రామం నుంచే ఎంపీటీసీ అభ్యర్థిని ఎంపిక చేసుకోవచ్చని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇన్‌చార్జి తహసీల్దార్‌కు సన్మానం

పెన్‌పహాడ్: ఉత్తమ అధికారిగా జిల్లా స్థాయి అవార్డు అందుకున్న ఇన్‌చార్జి తహసీల్దార్ లాలును సోమవారం పెన్‌పహాడ్ తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు రంజిత్‌రెడ్డి, అజీజామున్నిసా, ఏఎస్ఓ రాధ, సీనియర్ అసిస్టెంట్ రాధ, జూనియర్ అసిస్టెంట్లు హాజార్, పుష్పా, సునీత, నజీర్, సిబ్బంది శివ, సలీం పాల్గొన్నారు.

నీటి కోసం కాలువలకు గండ్లు



బండరామారంలో కాలువకు గండి పెట్టి పొలానికి పారిస్తున్న నీరు

తుంగతుర్తి: మండలంలోని బండరామారం గ్రామ శివారులో కొందరు రైతులు సాగునీటి కోసం ఎస్సారెస్పీ మైనర్ కాలువలకు గండ్లు పెట్టి నీటిని పొలాలకు మళ్లిస్తున్నారు. కాలువలకు గండ్లు పెట్టడంతో తమకు సాగు అందడం లేదని చివరి ఆయకట్టు రైతులు వాపోతున్నారు. ఈ విషయంపై ఎస్సారెస్పీ డీఈఈ నవీన్‌ను వివరణ కోరగా ఎస్సారెస్పీ కాలువకు రైతులు గండ్లు పెడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటమని తెలిపారు.